**Prime Minister Narendra Modi inaugurates four major projects of VPA in a virtual mode during the Global Maritime India Summit that commenced in Mumbai**



# విశాఖ పోర్టులో నాలుగు ప్రాజెక్టులకు
# మోడీ వర్చువల్ ప్రారంభోత్సవం

**విశాఖపట్నం, న్యూస్‌లీడర్, అక్టోబర్ 17:** విశాఖ పోర్టుకు సంబంధించిన నాలుగు ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల్ని మంగళవారం ప్రధాని మోడీ ఢల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ముంబయి కేంద్రంగా నిర్వహించిన 'గ్లోబల్ మారీట్కెం ఇండియా సమ్మిట్-2023' ను ప్రారంభించిన మోడీ దేశంలోని మేజర్ పోర్టులకు సంబంధించిన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు.

**పీపీపీ పద్ధతిలో..**

విశాఖ పోర్టు పరిధిలో యాంత్రికీకరణ పనుల్ని పీపీపీ పద్ధతిలో అధికారులు చేపట్టారు. ఈక్యూ-7, డబ్ల్యూక్యూ-7, 8, డబ్ల్యూక్యూ-6 అనే మూడు బెర్తుల్ని యాంత్రీకరించే పనిని విశాఖ పోర్టు చేపట్టిన విషయం తెలిసిందే. ఇందుకోసం పోర్టు రూ.655 కోట్లను కేటాయించింది. ఈ మూడు ప్రాజెక్టులకూ సంబంధించే మోడీ శంకుస్థాపన చేశారని అధికారులు తెలిపారు. అదే విధంగా ఇప్పటికే విస్తరించిన విశాఖ కంటైనర్ టెర్మినల్ ఫేజ్-2 ప్రాజెక్టును మోడీ జాతికి అంకితం చేశారు. ఈ ప్రాజెక్టులు డీబీఎఫ్‌వోటీ విధానంలో సుమారు రూ.633తో విస్తరించారు. వర్చువల్ విధానంలో మోడీ ప్రారంభించిన ఈ ప్రాజెక్టులకు సంబంధించిన ఏర్పాట్లను విశాఖ కంటైనర్ టెర్మినల్‌లో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పోర్టు ఉన్నతాధికారులు, వీసీటీపీఎల్, జేఎం భక్షీ, బోత్రా సంస్థల సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.



VISAKHAPATNAM PORT AUTHORITY
An ISO 9001, ISO 14001, ISO 45001 Certified & ISPS Compliant Port

### వీపీఏకు సంబంధించి

# నాలుగు ప్రాజెక్టులు ప్రారంభం

**విశాఖపట్నం జననేత న్యూస్:** విశాఖపట్నం పోర్టు అథారిటీకి సంబంధించిన నాలుగు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ముంబై కేంద్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్ 2023ను ప్రారంభించారు. ప్రధాని మోడీ దేశంలోని మేజర్ పోర్టులకు సంబంధించిన ప్రాజెక్టులను ప్రారంభించారు.



విశాఖపట్నం పోర్టు పరిధిలో యాంత్రీకరణ పనులను పిపిపి పద్ధతిలో చేపట్టింది. ఈక్యూ 7, డబ్ల్యూ క్యూ 7, 8, డబ్ల్యూక్యూ 6 మూడు బెర్త్‌లను యాంత్రీకరించే పనిని విశాఖపట్నం పోర్టు చేపట్టింది. ఇందుకోసం పోర్టు 655 కోట్ల రూపాయలను కేటాయించింది. ఈ మూడు ప్రాజెక్టులకు సంబంధించి ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేశారు. ఇక విస్తరించిన విశాఖ కంటైనర్ టెర్మినల్ ఫేజ్ 2 ప్రాజెక్టును మోడీ జాతికి అంకితం చేశారు. ఈ ప్రాజెక్టులు డిబిఎఫ్ఓటి విధానంలో సుమారు 633 కోట్ల రూపాయలతో విస్తరించారు. వర్చువల్ విధానంలో మోడీ ప్రారంభించిన ఈ ప్రాజెక్టులకు సంబంధించిన ఏర్పాట్లను విశాఖ కంటైనర్ టెర్మినల్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోర్టు ఉన్నతాధికారులు, విసిటిపిఎల్, జెఎం బక్షి, బోత్రా సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.



